క్లుప్తంగా

జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక


శ్రీమాన్

జమ్మికుంట: కోరపల్లి గ్రామంలోని జిల్లాపరిషత్ పాఠశాలకు చెందిన వంగ శ్రీమాన్ అనే 9వతరగతి విద్యార్థి ఇటీవల నిర్వహించిన మండలస్థాయి హ్యాండ్ రైటింగ్ పోటీల్లో పాల్గొని జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి శనివారం తెలిపారు. ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు అభినందించారు.

దరఖాస్తు చేసుకోండి

మానకొండూర్ రూరల్: శ్రీనివాస్‌నగర్ గ్రామంలోని కేజీబీవీ ఇంటర్‌లో స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నామని స్పెషల్ ఆఫీసర్ మూల స్వప్న తెలిపారు. ఇంటర్ సీఈసీ ఇంగ్లిష్‌మీడియంలో 28, ఎంపీహెచ్‌డబ్ల్యూలో 19, 8వతరగతిలో 7, 6వతరగతిలో 23 ఖాళీలున్నాయని, ఆసక్తి ఉన్న విదార్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

సెప్టెంబర్ 1 చీకటి దినం

గన్నేరువరం: సెప్టెంబర్ 1 సీపీఎస్ ఉద్యోగులకు చీకటి దినమని టీసీపీఎస్ఈఏ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పుప్పాల కృష్ణకుమార్, హన్మండ్ల భాస్కర్ అన్నారు. శనివారం గుండ్లపల్లిలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. సీపీఎస్ విధానం ఉద్యోగులకు శాపంగా మారిందని, 2004 సెప్టెంబర్ 1న సీపీఎస్ విధానం అమల్లోకి వచ్చిందన్నారు.

శ్రమదానం


శ్రమదానం చేస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, విద్యార్థులు తదితరులు

జమ్మికుంట: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ఆవరణలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శనివారం శ్రమదానం చేపట్టారు. పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం తొలగించారు. ప్రిన్సిపాల్ బి.రమేశ్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు శ్రమదానం, సాంస్కృతిక, వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలన్నారు. స్టాఫ్ సెక్రటరీ గణేశ్, అకాడమిక్ కోఆర్డినేటర్ రాజేంద్రం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఎంబాడి రవి, లోఖండె రవీందర్, అధ్యాపకులు శ్యామల, మాధవి, ఉమాకిరణ శ్రీనివాస్‌రెడ్డి, రాజ్‌కుమార్, సుష్మ, రవిప్రకాష్, విద్యార్థులు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

సన్మానం


సత్యనారాయణను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

చొప్పదండి: జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు ఇనుగుర్తి సత్యనారాయణ శనివారం విరమణ పొందగా.. ఉపాధ్యాయులు, విద్యార్థులు సన్మానించారు. ఎంఈవో మోహన్, హెచ్ఎం వైద్యుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు పలు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ఇప్పనపల్లి సాంబయ్య, కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుర్చీలు వితరణ



చిగురుమామిడి: బొమ్మనపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు నేలపై కూర్చొని చదువుకుంటున్న పరిస్థితిని చూసి గ్రామానికి చెందిన దేశిని లక్ష్మీనారాయణ తన తండ్రి మాజీ ఎమ్మెల్యే చిన్నమల్లయ్య పేరున 20 కుర్చీలను బహూకరించారు. శనివారం మండల విద్యాధికారిణి పావని చేతుల మీదుగా పంపిణీ చేశారు. జెడ్పీ, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్‌రావు, విక్రమ్‌కుమార్, పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు దుబ్బాక బాల్‌రెడ్డి, పొన్నం అమరేందర్, శ్యామల, అరుణ తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు విజయవంతం చేయాలి

జమ్మికుంట: నియోజకవర్గంలోని మండలాల అధ్యక్షులు మండలంలోని గ్రామాల్లో మున్నూరు కాపు కుల పెద్దలతో సమన్వయం చేసుకుంటూ సభ్యత్వ నమోదు విజయవంతం చేయాలని మున్నూరు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొన్నగంటి మల్లయ్య అన్నారు. శనివారం పట్టణంలో పట్టణ అధ్యక్షుడు ఏబూషి శ్రీనివాస్ అధ్యక్షతన కాపు ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. సభ్యత్వ నమోదు పుస్తకాలను నియోజకవర్గ ఇన్‌చార్జి ముప్పిడి సునీల్‌కు అందజేశారు. వీణవంక, హుజూరాబాద్, ఇల్లందకుంట మండల అధ్యక్షులు పురంశెట్టి చేరాలు, ఆకుల సదానందం, అప్పాల రమేశ్, సీనియర్ నాయకులు ఆకుల రాజేందర్, సాయిని రవి, రవికుమార్, తిరుపతి, విష్ణు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

అటకెక్కిన హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణాలు


పెద్దపాపయ్యపల్లిలో పిల్లర్ దశలో ఆగిపోయిన నిర్మాణం


సిర్సపల్లిలో హెల్త్ సెంటర్ నిర్మాణానికి కేటాయించిన స్థలం

- ఒక్కో భవనానికి రూ.20లక్షలు కేటాయింపు
- వివిధ స్థాయిల్లో ఆగిపోయిన వైనం
- నిధులు లేవంటూ చేతులెత్తేసిన కాంట్రాక్టర్లు
- అరకొర వసతులతో సబ్ సెంటర్లు

హుజూరాబాద్‌రూరల్: ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంలో భాగంగా అప్పటి బీఆర్ఎస్ సర్కార్ మంజూరు చేసిన హెల్త్ సబ్ సెంటర్ల పక్కా భవన నిర్మాణ పనులు ఆగిపోయాయి. ప్రభుత్వం పట్టించుకోపోవడంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. దీంతో పేదలకు మెరుగైన సేవలు అందని ద్రాక్షగానే మారాయి.

ఒక్కో భవనానికి రూ.20లక్షలు

గత ప్రభుత్వం పట్టణాలు, పల్లెల్లో దవాఖాన్లకు పక్కా భవనాలు, ఆధునిక పరికరాలు సమకూర్చింది. మారుమూల ప్రాంతాల్లో సైతం ఉత్తమ సేవలు అందించేందుకు హెల్త్ సబ్ సెంటర్లను ఏర్పాటు చేసింది. మండలవ్యాప్తంగా 11 ఆరోగ్య ఉప కేంద్రాలుండగా.. అందులో 3 మాత్రమే శాశ్వత భవనాలున్నాయి. మిగతావి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో, ప్రభుత్వ పాఠశాల భవనాల్లో తాత్కాలికంగా సేవలందిస్తున్నారు. ఉప కేంద్రాల్లో ఇబ్బందులు తొలగించేందుకు గత ప్రభుత్వం ఒక్కో భవనానికి రూ.20లక్షల చొప్పున నిధులను మంజూరు చేసింది.

నిలిచిన పనులు

ఆరోగ్య ఉప కేంద్రాలకు పక్కా భవనాల నిర్మాణ పనులు బేస్‌మెంట్ దశలో ఉన్నాయి. అయితే ఫండ్స్ విడుదల కాకపోవడంతో నిర్మాణాలు ఆగిపోయాయి. అనేకచోట్ల బేస్‌మెంట్ స్థాయిలోనే పనులు నిలిచిపోయాయి. కాంట్రాక్టర్లు నిధుల కోసం ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం నిధులు విడుదల చేస్తేనే పనులు ముందుకు సాగనున్నాయి.

అరకొర వసతులతో..

ఆరోగ్య ఉప కేంద్రాల్లో రోగులు, గర్భిణులకు వైద్య సేవలందిస్తున్నారు. పోషకాహార లోపం ఉన్నవారికి ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలు, కుష్టు, క్షయ రోగులకు వైద్యుల సూచనల మేరకు మందులిస్తున్నారు. చిన్నారులకు టీకాలు వేస్తున్నారు. గ్రామాల్లో జనన, మరణాలను నమోదు చేస్తున్నారు. అయితే కొన్ని గ్రామాల్లో ప్రస్తుతం ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలు అరకొర వసతులతో నడుస్తున్నాయి. మరికొన్నిచోట్ల ఇరుకు గదుల్లో నెట్టుకొస్తుండడంతో.. రోగులు, వైద్య సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు.

తప్పని తిప్పలు



గ్రామంలోని హెల్త్ సెంటర్‌లో సరైన సదుపాయాల్లేక ఇబ్బందులు పడుతున్నాం. అసలే సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయి. రెక్కాడితే గానీ డొక్కాడని కుటుంబాలు చాలా ఉన్నాయి. వారికి నాణ్యమైన వైద్య సేవలందించడానికి హెల్త్ సెంటర్‌లో సరైన సదుపాయాల్లేక ఇబ్బందులు పడుతున్నారు.

– పల్లె రాజేశ్, గ్రామస్తుడు, పెద్దపాపయ్యపల్లి


గన్నేరువరం: మండలంలోని అంతర్గత రహదారులు అధ్వానంగా మారాయి. చినుకు పడితే చిత్తడిగా మారిపోతున్నాయి. గ్రామాల్లో సీసీ రహదారులు గుంతలమయంగా మారడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. చీమలకుంటపల్లిలో రహదారి బురదమాయంగా మారింది. జంగపల్లి–మాదాపూర్, మాదాపూర్–ఖాసీంపేట, ఖాసీంపేట–చొక్కారావుపల్లె తదితర గ్రామాల మధ్య గల అంతర్గత రహదారులు అభివృద్ధికి నోచుకోక అధ్వానంగా మారుతున్నాయి. భారీ వర్షాలు కురిస్తే వాగులు, కల్వర్టులు ఉప్పొంగడంతో చొక్కారావుపల్లె గ్రామానికి మండలంతో సంబంధాలు నిలిచిపోతున్నాయి. ఆయా గ్రామాలు ప్రజలు, ప్రయాణికులు, విద్యార్థులు ప్రయాణానికి అవస్థలు పడుతున్నారు. రహదారులను అభివృద్ధిపరిచి ప్రయాణానికి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227


హుజూరాబాద్‌లో రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు


చొప్పదండి: రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మ దహనం

హుజూరాబాద్: అంబేడ్కర్ చౌరస్తా వద్ద శనివారం కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను బీజేపీ నాయకులు దహనం చేశారు. ప్రధాని తల్లిని అవమానపరిచేలా రాహుల్‌గాంధీ మాట్లాడడం సరికాదన్నారు.

చొప్పదండి: మండల కేంద్రంలో బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో, ఆర్నకొండలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. చిల్ల శ్రవణ్, మొగిలి మహేశ్, చేపూరి సత్యనారాయణ, సింగిరెడ్డి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

మానకొండూర్: మానకొండూర్‌లో బీజేపీ నాయకులు కరీంనగర్–వరంగల్ జాతీయ రహదారిపై బైఠాయించి రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. మియాపురం లక్ష్మణాచారి, సొన్నకుల శ్రీనివాస్, పోచంపల్లి శ్రీనివాస్, మార్కొండ రమేశ్ పటేల్, ఆరెపల్లి సునంద్‌కుమార్, ఆరెల్లి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

శంకరపట్నం: కేశవపట్నంలో రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను బీజేపీ నాయకులు దహనం చేశారు. అనిల్, వెంకట్‌రెడ్డి, రాములు, కొంరయ్య, జైపాల్, శ్రీనివాస్, అశోక్, సాగర్, సారయ్య, రాజు తదితరులున్నారు.

రామడుగు: మండల కేంద్రంలో బీజేపీ నాయకులు రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. మండల అధ్యక్షుడు రవీందర్, ప్రభాకర్‌యాదవ్, ఉప్పు రాంకిషన్, ఒంటెల కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జమ్మికుంట: ప్రధాని తల్లిపై రాహుల్‌గాంధీ అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా పట్టణంలోని గాంధీచౌక్ వద్ద బీజేపీ పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు ఆధ్వర్యంలో రాహుల్ దిష్టిబొమ్మను శనివారం దహనం చేశారు. వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాజేశ్‌ఠాగూర్, కైలాసకోటి గణేశ్, పల్లపు రవి, బచ్చు శివన్న, ఇటుకాల స్వరూప తదితరులు పాల్గొన్నారు.

గంగాధర: కరీంనగర్–జగిత్యాల ప్రధాన రహదారి మధురానగర్ చౌరస్తాలో రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మ దహనం చేశారు. బీజేపీ నాయకులు పంజాల ప్రశాంత్, తూం నారాయణ, మల్యాల వినయ్‌సాగర్, సదాల భాస్కర్, ఎట్టెపు కనకయ్య, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గన్నేరువరం: రాహుల్‌గాంధీ వ్యాఖ్యలు కుసంస్కారానికి నిదర్శనమని బీజేపీ మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేశ్ అన్నారు. గన్నేరువరంలో ఆందోళన చేపట్టి రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. నాయకులు సొల్లు అజయ్‌వర్మ, ఏలేటి చంద్రారెడ్డి, విలాసాగరం రామచంద్రం, మచ్చ బాలరాజు, పుల్లెల రాము, కాంతాల రాజిరెడ్డి, బద్దం అనంతరెడ్డి, గాదె వెంకన్న, పుల్లెల జగన్మోహన్, మునిగంటి లింగయ్య, హరీశ్, సాయిగణేశ్, దొగ్గల జగన్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై ప్రచారం


నవాబుపేట్‌లో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నేతలు

చిగురుమామిడి: రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, పథకాలను నిరంతరం కొనసాగిస్తుందని మండల అధ్యక్షుడు, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి అన్నారు. శనివారం నవాబుపేట్ గ్రామంలో పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటా తిరిగి ప్రజా సంక్షేమ పథకాలపై ప్రచారం నిర్వహించారు. ఇల్లు లేనివారికి ఇందిరమ్మ ఇళ్లు వచ్చాయని, రేషన్ కార్డులకు దరఖాస్తు పెట్టుకున్న ప్రతీ కుటుంబానికి కార్డులు కూడా జారీ అయ్యాయన్నారు. ఠాకూర్ నరేందర్‌సింగ్, పూల లచ్చిరెడ్డి, బోయిని వేణుగోపాల్, పర్శరాములు, షాబుద్దీన్, కాంతాల మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

శంకరపట్నం: తాడికల్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 27 మంది పదోతరగతి విద్యార్థులకు మోదీ కానుకగా మంత్రి బండి సంజయ్‌కుమార్ పంపించిన సైకిళ్లను బీజేపీ నాయకులు శనివారం పంపిణీ చేశారు. మండల అధ్యక్షుడు అనిల్, వెంకట్‌రెడ్డి, దండు కొంరయ్య, దొంగల రాములు, శ్రీనివాస్, రాజేందర్, ప్రశాంత్, ప్రవీణ్, సాగర్, మహేశ్ తదితరులున్నారు.


తిమ్మాపూర్: అన్నం వడ్డిస్తున్న సీఐ సదన్‌కుమార్


చొప్పదండి: భజన చేస్తున్న భక్తులు

కుంకుమ పూజలు.. అన్నదానాలు.. భజనలు


గట్టుదుద్దనపల్లిలో అన్నదానం

చొప్పదండి: పట్టణంలోని గణనాథుల మండపాల్లో శనివారం భక్తులు అన్నదానాలు, భజనలు, మహిళలు కుంకుమ పూజలు చేశారు. భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

మానకొండూర్: గట్టుదుద్దనపల్లిలోని ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో వినాయక మండపం వద్ద శివరామకృష్ణ భజన మండలి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

తిమ్మాపూర్: మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం సమీపంలోని శ్రీహోమ్స్ టౌన్‌షిప్‌లో గణనాథుడికి నాలుగో రోజు ప్రత్యేక పూజలు చేశారు. టౌన్‌షిప్‌లోని భక్తులు కుటుంబ సమేతంగా వచ్చి పూజలు చేశారు. మహిళలు కుంకుమ పూజలో పాల్గొన్నారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి గణపతి పూజ చేశారు. సాయంత్రం పూజలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. సీఐ సదన్‌కుమార్ స్వామివారికి మొక్కులు చెల్లించి అన్నదానంలో పాల్గొన్నారు. నిర్వాహకుడు బత్తుల అపర్ణ–రాకేశ్, గౌతమ్, హిమాన్షు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావుల రమేశ్, లక్ష్మణ్‌గౌడ్, రాము, రమేశ్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

చెక్కులు అందజేత


చెక్కులు అందిస్తున్న నాయకులు

గంగాధర: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన రూ.22,56,500 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను శనివారం కాంగ్రెస్ నాయకులు అందజేశారు. తోట కరుణాకర్, బూర్గు గంగన్న, సాగి అజయ్‌రావు, సత్తు కనకయ్య, దోర్నాల శ్రీనివాస్‌రెడ్డి, రేండ్ల రాజిరెడ్డి, గరికంటి కరుణాకర్, ముచ్చ శంకరయ్య, దోమకొండ మహేశ్, మల్లయ్య, శంకర్, మ్యాక వినోద్, ఎమిరెడ్డి నాగేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతు కుటుంబానికి..


పోచమల్లుకు చెక్కు అందిస్తున్న రాజేశ్వర్‌రావు

గన్నేరువరం: మాదాపూర్ గ్రామానికి చెందిన కరీంనగర్ డెయిరీ పాడి రైతు సభ్యుడు జెల్ల పోచమల్లు భార్య రాధమ్మ ఇటీవల మృతిచెందింది. వారి కుటుంబానికి శనివారం కరీంనగర్ డెయిరీ కేంద్రంలో గ్రామ చైర్మన్ బండి తిరుపతి ఆధ్వర్యంలో చైర్మన్ రాజేశ్వర్‌రావు డెయిరీ ఆర్థిక భరోసా కింద రూ.50వేల చెక్కును అందజేశారు.

శంకరపట్నం: అనారోగ్యంతో మరణించిన పాడి రైతుల కుటుంబాలకు కరీంనగర్ డెయిరీ చైర్మన్ రాజేశ్వర్‌రావు రూ.50వేల చొప్పున చెక్కులను పంపిణీ చేశారు. మొలంగూర్ గ్రామానికి చెందిన పోచయ్య, మెట్‌పల్లి గ్రామానికి చెందిన తోట రవీందర్, గద్దపాక గ్రామానికి చెందిన పల్కల ప్రభాకర్‌రెడ్డి, లింగాపూర్ గ్రామానికి చెందిన నీరటి రాజయ్య కుటుంబాలను శనివారం పరామర్శించారు.

వసతిగృహాలు తనిఖీ


వంట సామగ్రి పరిశీలిస్తున్న ఎంపీడీవో

రామడుగు: మోడల్ స్కూల్, బీసీ బాలికల వసతిగృహాలను తహసీల్దార్ రాజేశ్వరి, ఎంపీడీవో రాజేశ్వరి శనివారం తనిఖీ చేశారు. విద్యార్థులకు అందజేస్తున్న భోజనం, వంటలను పరిశీలించారు. వంటగదిలో సామగ్రితోపాటు వంటలకు ఉపయోగిస్తున్న పప్పులు, నూనెలు, కూరగాయలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనమందించాలని సూచించారు.

పెన్షన్‌దారుల సమావేశం


సమావేశానికి హాజరైన పెన్షన్‌దారులు

గంగాధర: మండల కేంద్రంలో శనివారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేయూత పెన్షన్‌దారుల సమావేశం నిర్వహించారు. మంద రాజు మాట్లాడుతూ.. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే వికలాంగులు, చేయూత పెన్షన్ పెంచాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 5న మండల కేంద్రంలో నిర్వహించే సన్నాహక సమావేశానికి పెన్షన్‌దారులు తరలిరావాలని పిలుపునిచ్చారు. నాయకులు బెజ్జంకి అనిల్, మారపెల్లి శ్రీనివాస్, చిలుముల రాజయ్య, రవీందర్, తడగొండ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

చిగురుమామిడి పోలీస్ స్టేషన్ తనిఖీ


స్టేషన్‌ను పరిశీలిస్తున్న సీపీ

చిగురుమామిడి: చిగురుమామిడి పోలీస్ స్టేషన్‌ను కరీంనగర్ సీపీ గౌస్ ఆలం శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. ఇటీవల కొత్తగా వచ్చిన పీసీలు సీనియర్ల సహాయంతో రికార్డుల నిర్వహణ నేర్చుకోవాలన్నారు. స్టేషన్‌లోని సిబ్బందితో మాట్లాడారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. ఎస్ఐ సాయికృష్ణ పనితీరును సీపీ అభినందించారు. తిమ్మాపూర్ సీఐ సదన్‌కుమార్ ఉన్నారు.

పౌర హక్కుల దినోత్సవం


ఇల్లందకుంట: పాల్గొన్న అధికారులు, గ్రామస్తులు

ఇల్లందకుంట: పౌర హక్కులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ రాజమల్లు అన్నారు. శనివారం బూజునూర్‌లో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. పౌరులు తమ హక్కులు, చట్టాల గురించి తెలుసుకోవాలన్నారు. ఎస్సై క్రాంతికుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి: ఆర్నకొండలో అధికారులు సివిల్ రైట్స్ డే నిర్వహించారు. తహసీల్దార్ నవీన్‌కుమార్ మాట్లాడుతూ.. అంటరానితనం నిర్మూలించాలని కోరారు. నాయబ్ తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో వేణుగోపాల్‌రావు, రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

గంగాధర: మల్లాపూర్ గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. అంబేడ్కర్ సంఘ భవనంలో గ్రామస్తులతో రెవెన్యూ, పోలీసు అధికారులు సమావేశం నిర్వహించారు. కలిసిమెలిసి ఉండాలని ఎస్సై వంశీకృష్ణ సూచించారు.

ఓటరు జాబితాపై సమావేశం


ఇల్లందకుంట: మాట్లాడుతున్న ఎంపీడీవో

ఇల్లందకుంట: రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల దృష్ట్యా ఓటరు జాబితాను రాజకీయ పక్షాల నాయకులు సరి చూసుకోవాలని ఎంపీడీవో రాజేశ్వర్‌రావు అన్నారు. రానున్న పంచాయతీ ఎన్నికలు, ఓటర్ జాబితా దృష్ట్యా అన్ని పార్టీల నాయకులతో ఎంపీడీవో కార్యాలయంలో శనివారం సమావేశం నిర్వహించారు. కార్యాలయంలో ఓటరు జాబితా సిద్ధంగా ఉందన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెద్ది కుమార్, బీజేపీ మండల అధ్యక్షుడు రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్: ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఆయా రాజకీయ పార్టీల నాయకులతో ఎంపీడీవో తూర్పాటి సునీత సమావేశమయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా ఓటర్ జాబితాపై ఆయా పార్టీల నాయకులతో చర్చించారు. బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి కొండాల్‌రెడ్డి, డీసీసీ జిల్లా అధికార ప్రతినిధి సొల్లు బాబు, డీఎస్పీ నాయకుడు రామ్ శ్రీనివాస్ తదితరులున్నారు.

జమ్మికుంట: ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో విజయ్‌కుమార్ అధ్యక్షతన ఓటర్ల జాబితా ముసాయిదాపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో శనివారం సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగిళి రమేశ్, కాంగ్రెస్ ప్రతినిధి దొగ్గల భాస్కర్, బీఎస్పీ మండల అధ్యక్షుడు దాసారపు మహేందర్, సీపీఐ మండల అధ్యక్షుడు గజ్జి అయిలయ్య, సీపీఎం మండల అధ్యక్షుడు శీలం శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

రామడుగు: వెదిర గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నూతన ఓటరు జాబితాను సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వెన్నం రాజమల్లయ్య స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి హాజరయ్యారు.

శంకరపట్నం: మండల పరిషత్ కార్యాలయంలో ఓటరు జాబితాపై రాజకీయ పార్టీల మండల అధ్యక్షులతో ఎంపీడీవో కృష్ణప్రసాద్ సమావేశం నిర్వహించారు. రాఘవేందర్‌రెడ్డి, బస్వయ్య, మహిపాల్, అనిల్, రాజిరెడ్డి పాల్గొన్నారు.

వ్యక్తిపై కేసు


ఫైనాన్స్ కార్యాలయం

గంగాధర: ఇంటి రుణం ఇప్పిస్తానని ఖర్చుల కోసం డబ్బులు వసూలు చేసి మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వంశీకృష్ణ పేర్కొన్నారు. ఆయన సమాచారం ప్రకారం.. పత్తికుంటపల్లి గ్రామానికి చెందిన గంగాధర అంజయ్య వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నాడు. ఇల్లు కట్టుకోవడానికి డబ్బులు అప్పు కావాలని రుద్రాక్ష మల్లయ్య, కడపల రాజమల్లును అడిగాడు. దోమల రమేశ్ అనే వ్యక్తి ఇంటి కోసం రుణాలిప్పిస్తాడని, మధురానగర్ చౌరస్తాలో అంజనీపుత్ర లోన్స్ అండ్ ఇన్సూరెన్స్ కన్సల్టెన్సీ పేరుతో ఆఫీసు ఉందని చెప్పారు. గంగాధర అంజయ్య రమేశ్‌ను సంప్రదించాడు. రూ.15లక్షల రుణం ఇప్పిస్తానని ప్రాసెసింగ్ ఫీజు కింద అంజయ్య వద్ద రూ.60వేలు వసూలు చేశాడు. నెలల తరబడి ఆఫీసు చుట్టూ తిరిగినా లోను ఇప్పించడం లేదని బాధితుడు వాపోయాడు. మరికొంతమంది వద్ద రుణాలిప్పిస్తానని రూ.2లక్షల వరకు వసూలు చేసినట్లు సమాచారముందని ఎస్సై పేర్కొన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
కరీంనగర్ జిల్లా:
9951602934, 9951602933, 9951602824
Office mail : knrjagati@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
కరీంనగర్ : శ్రవణ్, ACO - 9948820305
కరీంనగర్ : రాజశేఖర్ - 9618304759
చొప్పదండి : మొండయ్య - 7997958217
మానకొండూర్ : మహేశ్ - 9573106760
హుజూరాబాద్ : రాములు - 9160083195
టోల్ ఫ్రీ నెం. : 1800 425 9899